WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

## వరంగల్

సోమవారం 07 అక్టోబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం




# సైజును బట్టి ధర

### అమాంతం పెరిగిన ఉల్లి ధరలు
### కిలోకు రూ.55 నుంచి రూ.70 వరకు..
### పండుగ పూట పేద, మధ్యతరగతి ప్రజల పరేషాన్
### అధిక వర్షాలతో పంట దిగుబడి తగ్గడమే కారణం
### సబ్సిడీపై ప్రభుత్వం విక్రయించాలని ప్రజల డిమాండ్

**మహబూబాబాద్**

పండుగ పూట ఉల్లి ధరలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. మూడు నెలల క్రితం వరకు రూ.20కి కిలో లభించిన ఉల్లిగడ్డల ధరలు అమాం తం పెరిగాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలోకు రూ.70కి చేరడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తినలేని పరిస్థితి నెలకొన్నది. ఇందులో సైజును బట్టి రేటు ఉన్నది. చిన్న సైజు అయితే రూ.55, మీడి యం అయితే రూ.65, పెద్ద గడ్డ అయితే రూ. 70కి కిలో చొ ప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. కూరగాయలు, వంట నూనెలు, అల్లం వెల్లుల్లి ధరలు పెరిగి ఓ వైపు ప్రజలు ఇబ్బంది పడుతుండగా, ఇప్పుడు ఉల్లి ధరలు ఆకాశాన్నంటుతుండడంతో కొందరు వాటిని కొనడమే మానేశారు. మరికొందరు వాటిపై పెట్టే ఖర్చును సగానికి తగ్గించుకుంటున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాకు ఉల్లిగడ్డ మహారాష్ట్ర నుంచి ఎకువగా దిగుమ తి అవుతుంది. గత నెలలో కురిసిన భారీ వర్షాలు, - మిగతా3లో



# నాటి వైభవమేది ?

### బతుకమ్మను చిన్నచూపు చూస్తున్న రేవంత్ ప్రభుత్వం
### కానరాని కానుకలు.. అందని డబ్బులు
### గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆడంబరంగా ఉత్సవాలు
### నేడు కనీస ఏర్పాట్లు లేక డీలాపడుతున్న మహిళలు
### కాంగ్రెస్ సర్కారుపై అసంతృప్తిలో ఆడపడుచులు

2 లో

# నాటి వైభవమేది ?

పరకాల

తెలంగాణ ఆడపడుచులకు అతి పెద్దదైన బతకమ్మ పండుగలో ప్రస్తుతం నాటి వైభవం కనిపించడం లేదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత పూర్వ స్థితిని సంతరించుకున్న పూల పండుగ నేడు అస్థిత్వం కోసం పోరాడాల్సి వస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో అధికారికంగా నిర్వహించిన వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడే వారు. ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం బతుకమ్మ వేడుకలపై చిన్నచూపు చూస్తున్నది. ఆడబిడ్డలు ఆడుకోవడానికి కనీస ఏర్పాట్లు కూడా చేయని దుస్థితి నెలకొంది. బతుకమ్మ కానుకలు రాక.. ఇస్తామన్న రూ. 500 ఇవ్వక మహిళలు డీలా పడిపోతున్నారు. కాంగ్రెస్ సర్కారు తీరుతో సంబురంగా బతుకమ్మ ఆడుకునే పరిస్థితి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కేసీఆర్ ప్రభుత్వంలో అధికారికంగా..**

తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కేసీఆర్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఊరూరా ఉత్సవాలను ఘనంగా చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్ల కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది. దీంతో గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటుతో పాటు బతుకమ్మ ఆడే, నిమజ్జనం చేసే ప్రాంతాన్ని చదును చేసి విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ఆడబిడ్డల ఆటపాటలతో సందడిగా మారేది.

**ప్రస్తుతం కానరాని ఏర్పాట్లు**

బతుకమ్మ పండుగ ప్రారంభమైన నాటి నుంచే గ్రామాల్లో వాడవాడలా సందడితో ఉండాల్సిన పల్లెలు నేడు వెలవెల బోతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా జరుగుతున్న బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తారని ఆశపడ్డ మహిళలకు అడియాసే మిగిలింది. గ్రామాల్లో బతుకమ్మ ఆట స్థలాల వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని మహిళలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మ పండుగకు వారం రోజుల ముందు నుంచే ఏర్పాట్లు జరిగిన నేపథ్యం నుంచి మూడు రోజుల ముందే హడావుడి చేసే దుస్థితికి దిగజారింది.

**నిమజ్జన ప్రాంతాలు అస్తవ్యస్తం**

సద్దుల బతుకమ్మ ఆడే, నిమజ్జనం చేసే ప్రాంతాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. కొన్నిచోట్ల స్థలాన్ని చదును చేయకపోవడంతో పాటు విద్యుత్ దీపాలను కూడా ఏర్పాటు చేయలేదు. మరికొన్ని ప్రాంతాల్లో ఈ ఏర్పాట్లు చేసినా నిమజ్జనానికి మహిళలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. పరకాల పట్టణంలోని మహిళలు పశువుల సంతలో బతుకమ్మ ఆడుకొని పక్కనే ఉన్న దామెర చెరువులో నిమజ్జనం చేస్తారు. అయితే సంతలో కేవలం విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. దామెర చెరువు ఘాట్ వద్ద మరికొన్ని మెట్లను తాత్కాలికంగా ఏర్పాటు చేసినా నిమజ్జనానికి ఇబ్బందిగా ఉన్నాయి. అవి అలాగే చెరువులోని పిచ్చి చెట్లను తొలగించలేదు.

## సైజును బట్టి ధర

-మొదటిపేజీ తరువాయి



వరదల కారణంగా ఉల్లి పంట బాగా దెబ్బతిన్నది. దీంతో జిల్లాకు ఉల్లి దిగుమతి తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు. ఉల్లిగడ్డల ధరలు పెరిగినప్పుడు ప్రభుత్వం రైతు బజార్లు, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సబ్సిడీపై అందించేది. కానీ, ప్రస్తుతం ప్రభు త్వం ఆ ప్రయత్నాలు చేయడం లేదు. బహిరంగ మార్కెట్‌లో రోజురోజుకూ పెరుగుతున్న ఉల్లిగడ్డల ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఉల్లి ధరలు ఆకాశాన్నంటినా కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీపై అందించేందుకు ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రైతు భరోసా అందకుండానే ముగిసిన సీజన్

**నిజామాబాద్ :** రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం చేయిచ్చింది. వానాకాలం వ్యవసాయ సీజన్ ముగిసిపోయింది. అంటే సాగు భూముల్లో పంటల సాగు ముగిసింది. కానీ, ప్రభుత్వం నుంచి రైతులకు అందాల్సిన పంటల పెట్టుబడి సాయం రైతు భరోసా అందనేలేదు. అసలు జిల్లాల వ్యవసాయ శాఖకు ప్రభుత్వం నుంచి రైతు భరోసా విషయంలో ఎలాంటి ఆదేశాలు అందలేదు. తెలంగాణ కొత్త రాష్ట్రంలో 2014 లో తొలిసారి అధికారంలోకి వచ్చిన నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం సీజన్ కు ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు సీజన్ల ( ఖరీఫ్, రబీ)కు రూ.10వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని రైతు బంధు పేరును అందించింది. నిరాటంకంగా కొనసాగింది. 2023 చివరన తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టి 10 నెలలు గడిచిపోయినా.. ఇంతవరకూ నయా పైస రైతులకు పెట్టుబడి సాయంగా అందించలేదు. రైతుబంధు పేరును రైతు భరోసాగా మార్చి, రూ.5వేల స్థానే ఎకరాకు రూ.7500 చొప్పున రెండు సీజన్లకు కలిపి రూ.15000 అందిస్తామని ఎన్నికల హామీల్లో పేర్కొంది. రైతు రుణ మాఫీకే నిధులన్నీ హరించుకుపోవడం తో రైతు భరోసా డబ్బులు వేయేలేదేమోన్న అభిప్రాయాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. రైతు రుణ మాఫీలో తలమున కలైన బ్యాంకర్లు, చివరకు పంట రుణాలనూ సకాలంలో ఇవ్వలేక పోయారు. పంట రుణాలు అందక, ప్రభుత్వం నుంచి పంటల పెట్టుబడి కోసం అందాల్సిన రైతు భరోసా సాయం అందక చివరకు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద రైతులు అప్పులు చేసి పంటలు సాగుచేసుకున్నారని రైతు సంఘం నాయకులు చెబుతున్నారు.రైతు భరోసాకు సంబం ధించి ప్రభుత్వం నుంచి తమకు ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కనీసం రైతు భరోసాకు సంబంధించిన సమాచారం కూడా లేదంటున్నారు. ఇపుడు రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ పంటల సర్వే లో నిమగ్నమై ఉంది. పంటల సాగు వివరాలతో డిజిటల్ సర్వే పనులు నడుస్తున్నాయి. ఈ వివరాలన్నీ సేకరించాక ప్రభుత్వానికి నివేదిస్తామని పేర్కొంటున్నారు. రైతు భరోసాకు ఎలాంటి రైతులు అర్హులు అన్న అంశాన్ని తేల్చేందుకు ప్రభుత్వం మంత్రుల ఉప సంఘాన్ని కూడా నియమించింది. ఈ కమిటీ నియామకైన రెండు వారాలకే ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని, ఆ నివేదిక అందాక అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ఇది జరిగి రెండు నెలల గడువు ముగిసినా.. ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. ఈ లోగా వ్యవసాయ సీజన్ ముగిసింది పోయింది. జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్లో 10.50 లక్షల పైచిలుకు ఎకరాల్లో పంటలు సాగుచేశారు. ఇందులో 5.40 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైతే, 5.10 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. గత ప్రభుత్వ హయాంలోని గణాంకాల మేరకు 5.42 లక్షల పైచిలుకు రైతులకు పంటల పెట్టుబడి సాయం అందేది. అప్పటి లెక్కల ప్రకారం జిల్లాలో రెండు సీజన్లకు కలిపి రమారమి రూ.1250 కోట్లు రైతు బంధు కింద అందేది. ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు సీజన్లకు కలిపి ఎకరాకు రూ.10వేలు అందిస్తే అంత మొత్తం ఖర్చయ్యేది. ప్రస్తుతం ప్రభుత్వం ఎకరాకు రూ.7500 చొప్పున అందిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రెండు సీజన్లకు ఎకరాకు రూ.15000 ఖర్చు చేయాల్సి వచ్చేది. అంటే, రూ.1875 కోట్లు రైతు భరోసా సాయం అందాల్సి ఉండింది. కానీ, సీజన్ ముగిసిపోయినా ఎలాంటి సాయం అందకపోవడంతో ఆ మేర జిల్లా రైతాంగం నష్టపోయినట్టేనని అభిప్రాయపడుతున్నారు.



# చిన్నారిని దీవించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు




ఆత్మకూరు, అక్టోబర్ 06, (ప్రజా జ్యోతి):
ఆత్మకూరు మండల కేంద్రానికిచెందిన బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు గంట రాహుల్ రెడ్డి రమ్య కుమారుడు రుద్ర వేదాంశ్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి ఆశీర్వదించారు. జన్మదినం వేడుక సందర్భంగా డాక్టర్ విజయ చందర్ రెడ్డి ఆశీర్వాదం అందించాడు. ఆయన వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మొలుగూరి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు బలవంతుల రాజు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బీజేవైఎం జిల్లా నాయకులు బత్తుల సుమంత్, సింగవేణి భరత్, మండల కార్యదర్శి జిట్టే మధు తదితరులు పాల్గొన్నారు.

# సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ అప్పగింత




చిట్యాల( ప్రజా జ్యోతి ) అక్టోబర్ 6 :
గిద్ద ముత్తారం గ్రామానికి చెందిన కట్ల సారయ్య కి చెందిన మొబైల్ ఫోను మే నెలలో తన కిరాణం షాపులో పనిచేస్తూ ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన ఫోన్ ని దొంగలించారని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకున్నాడు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా సంబంధిత కానిస్టేబుల్స్ కోమల మమత లాల్ సింగ్ లు మొబైల్ ఫోనును చేదించి బాధితునికి అందించారు. విధి నిర్వహణ పట్ల వారిని ఎస్ఐ శ్రవణ్ కుమార్ అభినందించారు

## బాధిత కుటుంబాన్ని కి బియ్యం పంపిణీ.

-ఎస్ ఆర్ ఆర్ అధినేత పరిపాటు శ్రీనివాసరెడ్డి.

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జొనగోని రవి అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ ఎం.డి.శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం1కింటా బియ్యం, నూనె డబ్బాను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు బాధిత కుటుంబానికి అందజేశారు.

# అమ్మవారి పూజలలో డీఎస్పీ దంపతులు

భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి) :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ గర్భగౌరీదేవి అమ్మవారి పూజలలో కాటారం డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి దంపతులు పూజలో పాల్గొన్నారు.ఆలయ పురోహితులు మాడుగుల చంద్రశేఖర శర్మ డీఎస్పీ దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వదించి, సాంప్రదాయబద్ధంగా సన్మానించి,అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మూడు సంవత్సరాలుగా దుర్గాదేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తూ వస్తున్నామని, అందరి సహాయ సహకారాలతో ఈ ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామన్న విశ్వాసం కలుగుతుందని గర్భగౌరీ ఆలయ చైర్మన్ మాడుగుల చెంద్రశేఖర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మోతం వెంకటేశ్వర్లు,మెరుగు నరసింహస్వామి,మెరుగు లక్ష్మణ్, కారెంగుల బాపురావు తదితరులు పాల్గొన్నారు.



# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) :
తోటి మిత్రుడు అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబానికి స్నేహితులందరూ కలిసి 60500 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. కొడకండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 లో పదవ తరగతి చదువుకున్న బొల్లోజు కృష్ణ చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నదని ఆయనతో కలిసి చదువుకున్న మిత్రులు తెలుసుకున్నారు. ఆదివారం కృష్ణాచారి దశదినకర్మ సందర్భంగా మిత్రులందరు కలిసి ఏడునూతల గ్రామంలోని వారి ఇంటి వద్ద 60500 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. చదువుకున్న రోజులలో కృష్ణ చారి తో గడిపిన స్నేహాన్ని గుర్తుచేసుకొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ చారి స్నేహితులు



బొల్లోజు ఉపేంద్ర చారి, పాము లక్ష్మీ నారాయణ, కడారి వెంకన్న, రూపాని లింగయ్య, బొల్లోజు దయాకర్ చారి, ఎస్. కే. యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలబారిన పడకుండా కాటమయ్య రక్షణకిట్లు అందజేత

బచ్చన్నపేటఅక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) :
కల్లుగీత గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాపాడేదే కాటమయ్య రక్షణ కిట్టు అని జనగామ జిల్లా కోఆర్డినేటర్ వెంకటయ్య మల్లయ్య అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మికులకు ట్రైనర్స్ గూడ రవీందర్. వడ్లకొండ వెంకటేష్. మొలుగురి సంతోష్ కుమార్.పోతుల అంజయ్య. బాల్ ని కార్తీక్ వారి అధ్వర్యంలో మండల గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగించే గీత కార్మికులను ప్రమాదాల నుండి రక్షించుట కొరకు, గాయాలు కాకుండా నివారించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్టు ఏర్పాటు చేసిందని తెలిపారు. గీత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్టు కార్మికులకు ఎంతో ఉపయకరమైందని దీనిని ఉపయోగించుకోవడం వల్ల ప్రమాదాలను



నివారణ నివారించవచ్చని అన్నారు. రక్షణ కిట్టు ఉపయోగించుకోకుండా తాటి చెట్టు ఎక్కి కిందపడితే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వదని తెలిపారు. కావున రక్షణ కిట్టు ప్రతి గీత కార్మికుడు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మికులు పాల్గొన్నారు

# నూతన ఎస్సైని సన్మానించిన మండల బిజెపి నాయకులు



బచ్చన్నపేట అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):
బచ్చన్నపేట మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె హమీదును బిజెపి మండల నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, మండల సీనియర్ నాయకులు



జూకాంటి గణేష్, పోతుల వెంకటేష్, జనగామ జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ గద్దరాజు, నాయకులు భాస్కర్, నగేష్, మల్లేష్, శంకర్ తదితరులు ఉన్నారు

# సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఆటో యూనియన్ సభ్యులు

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 06 ( ప్రజాజ్యోతి ) :**

తాటికొండ గ్రామం నుండి స్టేషన్ ఘనపూర్ వెళ్లే దారిలో రాకపోకలకు మూలమలుపుల వద్ద వాహనాలు కనబడకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు అయ్యే అవకాశాలు ఉన్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకొని సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్ సభ్యులందరూ మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి ని ఆశ్రయించడం జరిగిందని వారు తెలిపారు . వారి విన్నపం మేరకు ఆదివారం చల్లా సుధీర్ రెడ్డి తన వంతు సహాయంగా తన సొంత ఖర్చుతో జెసిపి పంపించి తాటికొండ నుండి ఘనపూర్ వరకు రోడ్డు పక్కన ఉన్న చెట్టు కొమ్మలు, రోడ్డుపైకి వచ్చిన వాటిని తొలగించారు . గత ఐదు సంవత్సరాల నుండి గ్రామానికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ గ్రామ ప్రజలకు ఎంత దూరం ఉన్నా మీ వెంటే అంటూ అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క సమస్యలను పరిష్కరిస్తున్న చల్ల సుధీర్ రెడ్డి కి సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్ తరపు నుండి కృతజ్ఞతలు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎండి సాజిత్, అధ్యక్షులు



మారపాక కుమార్, ఉపాధ్యక్షులు బిట్ల నరేష్, కార్యదర్శి మారపాక స్వామి, మరియు సభ్యులు మారపాక శ్రీను, మారపాక శ్రీనివాస్ , మారపాక వీరస్వామి, మారపాక శ్రీనివాస్ , మారపాక ప్రేమ్ కుమార్, ఎండి ఎజాస్, పందుగ పరుశురాం, బొంగోని ప్రవీణ్, ఎం మురళి, బాణాల రాజు, ఇస్రం సారయ్య, బండి విఠల్, కావట్టి రాజు, తాటికాయల రాజు , నారబోయిన రామాంజనేయులు మరపాక రామచంద్రు (ఆజాద్), తదితర సభ్యులందరూ చల్ల సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు .

# ఒకే వేదికపై ఆరుతరాల బోడకుంటి కుటుంబీకులు

**-కుటుంబ సభ్యుల కలయిక ఎంతో ఆనందాన్ని ఇచ్చింది**

**-మాజీ ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు**

**బచ్చన్నపేట అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):**

ఆరుతరాల కుటుంబీకులను ఏకం చేసి ఒకే వేదికపై అందరూ కలుసుకొని కుటుంబాల బాగోగులు తెలుసుకొని ఏకమైన సందర్భం ఆదివారం మండల కేంద్రంలోని శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో కుటుంబ సమేతంగా కలుసుకున్నారు వివరాలలోకి వెళితే మండల కేంద్రానికి చెందిన బోడ కుంటి వంశీకులు గత తాత ముత్తాతల కుటుంబాల సభ్యులను ఏకం చేసి అందరు ఒకే వేదికపై నిలిచి అందరి బాగోగులు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నామని ఈ కార్యక్రమానికి ఆయా కుటుంబాల సభ్యులు అయిన బోడకుంటి శ్రీను,బోడకుంటి క్రాంతి కుమార్,బోడకుంటి అనిల్,బోడకుంటి శశిధర్,బోడకుంటి పృద్వీలు, ఏకమై తన కుటుంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులను కలుస్తూ చరవాణిలో మాట్లాడుతూ మనమంతా ఒకే కుటుంబానికి చెందిన వారము మనమందరము ఒక దగ్గర చేరి మన కుటుంబాల విషయాలను పంచుకుందామని చెప్పడంతో ఆయా



కుటుంబాలకు చెందిన వారందరూ వస్తామని చెప్పి ఆదివారం కలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలలో ఒకరైన మాజీ ప్రభుత్వ విప్ బోడ కుంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇలా ఒకే వేదికపై తా మందరం చేరుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలానే ప్రతి కుటుంబం కలిసిమెలిసి ఉంటే రాబోయే తరాలకు మనము సందేశాన్ని ఇచ్చిన వారం అవుతామని అన్నారు. కలిసిన వారిలో డాక్టర్ బోడ కుంటి రాములు, రిటైర్డ్ టీచర్ బోడ కుంటి మల్లయ్య, బోడ కుంటి ప్రభాకర్, తదితర కుటుంబ సభ్యులు ఉన్నారు

# ఎమ్మెల్యే మురళి నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిలువేరు సమ్మయ్య గౌడ్





**-ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని రక్తదానం చేసిన చిలువేరు సమ్మి గౌడ్**

**కేసముద్రం, అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):**

ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళీనాయక్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఎమ్మెల్యే మురళి నాయక్ కి గజమాల వేసి శాలువాతో సత్కరించి,ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని,వారు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నతమైన పదవులను అవరోధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మురళి నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మురళి నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో సమ్మయ్య గౌడ్, గోపాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,గాజుల రవి,గోపాల శ్రీనివాస్ రెడ్డి,కొండేటి కళాధర్, పబ్బతి సారంగం, వాంకుడోత్ రాజా, పబ్బతి ప్రశాంత్ గౌడ్, భాను,పూస క్రాంతి, అనీల్, ప్రశాంత్ . సాయి తదితరులు పాల్గొన్నారు.

# చెక్కుల అందజేత



**చిట్యాల ( ప్రజా జ్యోతి ) అక్టోబర్ 6 :**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన 77 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.26 లక్షల 70వేల రూపాయల చెక్కులను అందజేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**చిట్యాల( ప్రజా జ్యోతి ) అక్టోబర్ 6**

మండల కేంద్రంలో 1999-2000 జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ బ్యాచ్ విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకోని ఇరవై ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక హైస్కూల్ లో పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేసుకోని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. అనంతరం స్కూల్ అవసారాలను తెలుసుకోని హైస్కూక్ కి ఒక కంప్యూటర్, పోడియం, రెండు టేబుల్స్, ఎలక్ట్రికల్ బెల్, హెడ్ మాస్టర్స్ చేర్, వైర్ లెస్ మౌత్ , డోనేట్ చెయడం జరిగింది.స్కూల్ లో పనికిరాకుండా పాడైపోయిన వాటర్ ప్యూరిఫైర్ మిషన్ ను రిపేర్ చేయించారు . కలసి చదువుకోని అకాల మరణం చెందిన మిత్రుల కుటుంబాలకు 28 వెల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గోని గత స్మృతులను పంచుకొని జరితోత్సవ వేడుకలను దిగ్విజయంగా జరుపుకున్నారు.

# దుర్గమ్మ గుల్లల్లో ప్రత్యేక పూజలు.

**రాయపర్తి మండలం అక్టోబర్ 6 ప్రజా జ్యోతి :**



ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పొరపాటు శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు సురేందర్ రాథోడ్ ఆదివారం మండలంలోని కాట్రపల్లి తిరుమల పల్లి గన్నారం కొండూరు పెరిక వేడు గ్రామాలలో దుర్గమ్మ నవరాత్రులలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పొరపాటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఆయన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తాము అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సార్ అధినేత టీం సభ్యులు పాల్గొన్నారు. సందర్భంగా గత వారం రోజుల క్రితమే ముందస్తుగా మాత విగ్రహార ఖరీదు నిమిత్తం విరాళాలు అందించినట్లు తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం



**జనగామ జిల్లా అక్టోబర్ 06(ప్రజాజ్యోతి ):**

నర్మెట్ట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రంగు మురళి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి సభ్యత్వ కన్వీనర్ ధారావత్ రాజు నాయక్ పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రంగు మురళి గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలో అనిచ్చిత రాజకీయ పరిస్థితులు నెలకొన్నవేళ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రైతుల కళ్ళలో ఆనందం నింపడానికి గాను పీఎం కిసాన్ నిధులు నింపడానికి దేశంలో 18 వ విడత రైతుల ఖాతాల్లో 20వేల కోట్ల రూపాయలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డైరెక్ట్ బెనిఫిట్ (డిబిటీ) ద్వారా వేయడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం అధికారా ప్రతినిధి రాజబోయిన శ్రీనివాస్. మండల దళిత మోర్చా అధ్యక్షుడు బుచ్చల కొమురెల్లి .మండల సభ్యత కన్వీనర్ సొక్కోం అనిల్ కుమార్ , ఉపాధ్యక్షుడు కొన్నే రాజు. జహంగీర్, మండల కార్యదర్శి మెతుకు సిద్ధులు, బూతు అధ్యక్షులు గాల్ రెడ్డి. నారాయణరెడ్డి. ప్రభాకర్ .నాగేష్. గోపాల చారి . శివ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండో ఫీల్ తో రైతుకు అధిక దిగుబడి

- మిర్చి పంటకు దిగుబడి ఇస్తున్న క్యూబికో,ఇండో లిజర్
- కొత్తగా మార్కెట్లోకి వచ్చిన క్యూబికో పురుగు మందు.



**మరిపెడ,అక్టోబర్06 (ప్రజా జ్యోతి) :**

ప్రముఖ భారత బహుళజాతి పెస్టిసైడ్స్ కంపెనీ ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కు చెందిన మిర్చికి రక్షణ కవచంగా పనిచేసే ఇండోఫిల్ వారి క్యూబికో, ఇండోలీజర్ అను మందును మరిపెడ మండలం ఇటికలగడ్డ గ్రామానికి చెందిన రైతు భూక్య పకీర గత 15 సంవత్సరాలుగా తన మిర్చి పంట కు క్యూబికో,ఇండో లేజర్ ను వాడుతున్నాడు అని తెలిపాడు. ఇండో లేజర్ మిర్చి పంటలో కీటకాలు,తెల్ల దోమ,పచ్చ దోమ,తామర,పురుగు నల్లి పై ముడత కింది ముడుతకు,రైతు నేస్తం గా పనిచేస్తుంది. ప్రముఖ కంపెనీ ఈ సంవత్సరం కొత్తగా క్యూబికో పురుగుమందును మార్కెట్లోకి తీసుకొచ్చింది. క్యూబికో, ఇండోలెజర్ సమర్థవంతంగా పనిచేస్తుందని రైతు ధీమా వ్యక్తం చేశాడు. రైతు వాడే విధానం ఇండో ఫీల్ కంపెనీ వారి క్యూబికో ఒక ఎకరానికి 250 గ్రాములు ఇండోలెజర్ లిక్విడ్ 250 మిల్లీలీటర్లు 150 లీటర్ల నీటిలో కలిపి తగిన మోతాదులో ప్రతి ఒక్క రైతు వాడుకో కోవాలని డిజి ఇ.శ్యామ్సుందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిజిఓ దస్రు నాయక్, ఎలమంచి తండా మాజీ సర్పంచ్ పార్వతి మంగీలాల్, బిచ్చు, కోక్య, రమేష్, అఖిల్,వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రాయపర్తి మండలం అక్టోబర్ 6 ప్రజా జ్యోతి :**

రాయపర్తి,దాదాపు 16 సంవత్సరాల కిందట వారంతా కలిసి ఒకే పాఠశాలలో చదువుకున్నారు. ఆడుకున్నారు పాడుకున్నారు.తరువాత వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఆదివారం తిరిగి బాల్యం లో విద్యను అభ్యసించిన అదే పాఠశాలలో ఆదివారం కలుసుకొని నాటి మధుర జ్ఞాపకాలను నెమరేసుకొని పంచుకున్నారు. దీంతో రాయపర్తి జడ్పీఎస్ఎస్ పాఠశాల లో పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాలలో 2007- 2008 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్నారు.అందరూ కలిసి విందు భోజనాలు ఆరగించి గ్రూప్ ఫొటోలు దిగి కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. విద్యాబుద్ధులు



నేర్పిన గురువులు సమ్మయ్య, కృష్ణమూర్తి, భాస్కర్ రావు,సత్యనారాయణ , ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐత అనిల్, రాజశేఖర్, విష్ణు, అనిల్, సందీప్ సుమన్, బాబు, సాగర్, మానస, సంధ్య, రాధిక, మమత, కోమల జ్యోతి, భవాని, శ్రీజ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి గౌడ సంఘంఆర్థిక సాయం

**టేకుమట్లఅక్టోబర్ 06 ప్రజాజ్యోతిన్యూస్ :**

మండలంలోని వెంకట్రావ్ పల్లి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు పొన్నంమల్లయ్య రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతిచెందగా, ఆదివారంజరిగిన దశదినకర్మకార్యక్రమం సందర్భంగా, టేకుమట్ల మండల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోతలో కొంతజమచేసుకొని, పదివేలరూపాయల ఆర్థికసాయంవారి కుటుంబానికి అందజేసి మేము ఉన్నామని భరోసా కల్పించారు.గౌడ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ మండలంలోని గౌడ కులస్తులను అంత ఏకంచేస్తూ,గౌడ కులంలో ఎవరు మృతి చెందిన గౌడల నుండి తలోకొంత జమచేసి మృతుల కుటుంబాలకు అందిస్తూ.గౌడుల ఐక్యతకు తోడ్పడుతున్నారు... ఇప్పటికే ఇంటికిపెద్ద దిక్కు కోల్పోయిన మూడు మృతుల కుటుంబాలకు ఆర్థికంగాచేయూతని అందించి.ఆకుటుంబాలకు బాసటగా నిలిచారు. ఇలావాట్సాప్ గ్రూపు వేదికగామండలంలో ని గౌడకులస్తులందరు ఏకమై ఆపదలో ఉన్న గౌడ సోదరులకు ఆపదలో అండగా ఉంటూ సాయంచేస్తూ ముందుకు సాగుతున్నారు. మండలగౌడ నాయకులు కాకుండా ఇతరఇతర ప్రాంతాలకుచెందిన గౌడ



అధికారులు కూడా ఆర్థికసాయం అందిస్తున్నారు. అందులో భాగంగానే చిట్యాల సిఐగన్మెన్ పుల అశోక్ గౌడ్ మృతుడి కుటుంబానికి 1500 ఆర్థికసాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గుర్రం శీను.రామకృష్ణ గౌడ్, పులి అశోక్ గౌడ్, పెసరురాజేష్ గౌడ్, కోటగిరి సతీష్ గౌడ్, నేరెళ్ల సునీల్ గౌడ్, గవాస్కర్ గౌడ్, పొన్నం చంద్రయ్య, కుమార్ గౌడ్, హరికృష్ణ గౌడ్, సంతోష్. రాజు, నేరెళ్ల శ్రీనివాసు ఐలయ్య, బండిశీను, నరేష్, సురేష్, కిరన్, మొగిలి, సదయ్య, దేవేందరు.తదితరులు పాల్గొన్నారు.

## జనగామ గుండ్ల గడ్డ కృష్ణబావి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**జనగామ జిల్లా అక్టోబర్ 06(ప్రజాజ్యోతి ):-**

జనగామ గుండ్లగడ్డ కృష్ణ బావి వద్ద గత 9 సంవత్సరాలుగా అమ్మవారి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారు. 4వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనం ఇస్తున్నారు .అక్కడి ప్రజలకు అనుకున్న కోరికలు నెరవేర్చే తల్లిగా ప్రగాఢ నమ్మకం. అక్కడి భక్తులు అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రులు జరుపుకుంటున్నారు.అమ్మవారి అన్న ప్రసాద దాత కే లక్ష్మీ బాయి,వారి కుమారుడు శేషు విరాట్ జీ లలితా దేవి వారి చిన్నారి చిరంజీవి చిదాన్వి నిర్వహణ శ్రీ గణేష్ దుర్గ భవాని యూత్ పురోహిత్ కృష్ణచార్యులు వారి కరకమలములచే, గట్టు దామోదర్, కొండ వీరేశం, బండవరం రాజేష్, శేషు విరాట్ జీ, దుబాయ్ శ్రీనివాస్, గుదినీయ త్రీయంబకేష్, చెల్లోజు నవీన్ కుమార్, ఆకుల నరేష్, గోగికార్ శివాజీ, బొల్లం ఎనగందల



సుధాకర్, కార్తీక్, ఎర్రగుంట్ల రమేష్, కొత్తపల్లి సత్తయ్య, బొడ్ల సాయి దత్త, మామిడిపల్లి శంకరు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు

**కేసముద్రం,అక్టోబర్ 6( ప్రజాజ్యోతి):**

కేసముద్రం మండలం అంబేద్కర్ సెంటర్ నందు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకలు జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేకును కట్ చేసి కార్యకర్తలు ఘనంగా సంబరాలు ఈ కార్యక్రమంలో కేసంద్రం స్టేషన్, అమీనాపురం, సబ్ స్టేషన్ గ్రామపంచాయతీల మహిళా సిబ్బంది కి, ఆశ వర్కర్ చీరల పంపిణీ శాసనసభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిగిరి సాంబయ్య, తరాల వీరేష్, బాదావత్ పవన్, మిట్ట గడుపుల. యాకూబ్, జూకంటి కుమారస్వామి, జాటోత్ రమేష్, చిట్ల సంపత్, కీర్తి సురేందర్, కత్తెరసాల



శ్రీనివాస్, చిట్ల రవి, అజ్మీర ,రమేష్, కాముని కుమారస్వామి, కళ్లెం, శ్రీనివాస్ రెడ్డి, మాసాడి శ్రీనివాస్, సామ సుధాకర్ రెడ్డి, మందుల కృష్ణమూర్తి, సోమరపు శ్రీరాములు, నరేటి కొమురయ్య, పృధ్వి, బోరెడ్డి వీరారెడ్డి, కొయ్యడ అశోక్, మిట్ట గడుపుల మహేందర్, ఏడు నూతల విజేందరరెడ్డి,భూక్య శ్రీనివాస్,,వెంకటాచారి, గుగులోతు రాము, జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, వేల్పుగొండ ఏలియా పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- నాటి గురువులతో పూర్వ విద్యార్థులు**

**- తాము చదువుకున్న పాఠశాలకు రూ .రెండు లక్షల ఒక వెయ్యి భారీ విరాళం**




**మరిపెడ,అక్టోబర్06 (ప్రజా జ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం జెడ్పిఎస్ఎస్ఎల్లంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 1989-90 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.జడ్పీఎస్ఎస్ 1989-90 ఎల్లంపేట పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉల్లాసంగా ఉత్సాహంగా పూర్వ విద్యార్థులు 34 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు. తిరిగి మళ్లీ పుట్టినట్లుగా అయిందని పూర్వ విద్యార్థుల సంతోషానికి అవధులు లేవు.ఈ సందర్భంగా అలనాటి గురువులు మేషక్,సట్టు.సోమయ్య,ఎల్లంపేట ప్రిన్సిపాల్ భాస్కరరావు మాట్లాడుతూ.. రక్తసంబంధం కంటే స్నేహ సంబంధం గొప్పదని,మనం ఎంత ఎదిగిన మన పాఠశాలను మరవకుండా,మీ బ్యాచ్ విద్యార్థులు ఎదుగుతున్నారని. కొనియాడారు.ఈ సందర్భంగా ఇటీవల భారీ వర్షాల కారణంగా ధ్వంసమైన పాఠశాల సామాగ్రి తిరిగి పునర్ నిర్మించడంలో 1989- 90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కొండ సత్యనారాయణ,ఒక లక్ష రూపాయలు, కొండ.రమేష్ బాబు 20 వేలు,బోడ వీరన్న పదివేలు,అజ్మీర భాషా పదివేలు,ఈర్లవెంకటేశ్వరరావు 10 వేలు, మిస్సంపల్లి బ్యాచ్ గా 10 వేలు,గండి శ్రీనివాస్ ,5 వేలు,మొత్తం బ్యాచ్ గా రెండు లక్షల ఒక వెయ్యి రూపాయలు, పాఠశాలకు అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయం ఆనందించ దగ్గ విషయమని వారి గురువులు వారిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వి. రవీందర్, ఎల్ రమేష్, వి. రాము,వి రామచంద్రు, కే.గోపాల్ , ఎ.దశరథ,బి, మల్సూర్, ఎం.బాలాజీ ఎన్.ముత్తయ్య, అర్జున్ సింగ్, హేమలత, అలివేలు, రాధా జయమ్మ, పద్మ, పి నరసయ్య, ఎం. రమేష్,బి.వెంకన్న, పి.రాములు, టి. శ్రీలక్ష్మి, జి జోత్స్న, ఎస్ లక్ష్మి,జి జ్యోతి, ఎం.సులోచన, బి అరుణ, ఎం కళావతి, ఎస్కే యాకుబ్, ఏ శ్రీనివాస్, ఏ అమర్ సింగ్,వి వెంకన్న,యన్. వెంకన్న, వెంకటాచారి, ఎస్ రమేష్, వెంకట నర్సు,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రెటరీ లింగంపల్లి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ పట్టణంలో నేడే బహుజన బతుకమ్మ

**-మహిళా సోదరులకు బహుజన బతుకమ్మ శుభాకాంక్షలు**

**-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి అక్టోబర్ 06 ప్రజా జ్యోతి :** మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ, స్త్రీలు గౌరవంగా జీవించి చాటి చెప్పే విధంగా బహుజన బతుకమ్మను అక్టోబర్ 2 నుండి 10 వరకు ఊరురా, వాడవాడ ఉద్యమముగా జరుపుకునే బతుకమ్మను హుస్నాబాద్ నియోజకవర్గ మహిళలు హుస్నాబాద్ పట్టణంలో నేడు జరుగుతున్న బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన మహిళా సోదరిమణులకు విజ్ఞప్తి చేస్తున్నాం. అక్టోబర్ 2 నా మంచుప్పల గ్రామం పాలకుర్తి మండలం జనగామ జిల్లాలో మొదలైన బహుజన బతుకమ్మ 7 అక్టోబర్ న హుస్నాబాద్ మండలం సిద్దిపేట జిల్లాలో జరుగుతున్నది. బహుజన బతుకమ్మ గతంలో గ్రామాలలో పండుగలాగా జరుపుకునే ఆనాటి బతుకమ్మ ఇప్పుడు లేకుండా పోయింది .అందుకనే ఈరోజు బతుకమ్మ డిజె సౌండ్ లతో కోలాటాలతో జరుగుతుంది .అనాదిగా వస్తున్న సాంప్రదాయ బతుకమ్మను ఊరురా పండుగవలె జరుపుకోవాలనే ఉద్దేశంతో అరుణోదయ సాంస్కృతిక సారధి విమలక్క ఆధ్వర్యంలో హుస్నాబాద్ లో జరిగే బతుకమ్మకు విమలక్క తో పాటు బీసీ సంక్షేమ మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ వస్తున్నందున బహుజన బతుకమ్మ ను విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, పొన్నాల వినోద్ కుమార్, ఎర్ర కార్తీక్, వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చండిక దేవి నవరాత్రులలో మహా అన్నప్రసాద వితరణ



**డోర్నకల్ అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):** డోర్నకల్ మండల కేంద్రంలోని జైన్ భవన్ లో వాయు సేన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 4వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనం ఇస్తున్నారు .అక్కడి ప్రజలకు అనుకున్న కోరికలు నెరవేర్చే తల్లిగా ప్రగాఢ నమ్మకం. అక్కడి భక్తులు అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రులు జరుపుకుంటున్నారు.ఆదివారం ఉత్సవ కమిటీ వారిచే మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.వాయుసేన ఉత్సవ కమిటీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,తుపాకుల. సతీష్, ప్రవీణ్, సాయి సూర్య,నూకల ఉమేష్,కొత్త యాకేష్, కొత్త నరేంద్ర, కొత్త కిషోర్, ఠాకూర్ గణేష్ , తవ్వ సీతారాంరెడ్డి, లకన్ లక్ష్మీనారాయణ, ఎల్లవుల అరుణ్, శ్రీకాంత్, బొబ్బల నరేష్, కర్ణాకర్, డి.రమణ,జి. ఉపేందర్ పి. వంశీ, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విలేకరులు



**కేసముద్రం, అక్టోబర్ 6( ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ జన్మదినోత్సవం సందర్భంగా కేసముద్రం మండలం అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేసముద్రం విలేకరులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే ఆరురారోగ్యాలతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, మంద విక్రమ్, కందుకూరి రాజు చారి,మిట్ట గడుపుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీసిరికొండ మధుసూదనా చారినికలిసిన బిఆర్ఎస్ నాయకులు



**టేకుమట్లఅక్టోబర్ 06 ప్రజాజ్యోతిన్యూస్ :** మండలంలోని సుబ్బక్కపల్లెగ్రామానికి చెందినబిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని మర్యాదపూర్వకంగా కలిసిశాలువాకప్పి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులులింగంపల్లి ప్రభాకర్ రావు,మాజీ సర్పంచ్ఊరుగొండ సమ్మయ్య, పాలడుగులభాస్కర్ జంగిటికుమార్ రాచమల్లకుమార్, లింగంపల్లికిషన్ రావు రేణికుంట్లరాము పాల్గొన్నారు.

# ఘనంగా ఆముదాల రితన్య రెడ్డి జన్మదిన వేడుకలు

**-ఆశీర్వదించిన పాత్రికేయులు,మాజీ ప్రజాప్రతినిధులు**




**బచ్చన్నపేట అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):** మండలంలోని రామచంద్ర గూడెం గ్రామానికి చెందిన వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు సామాజిక కార్యకర్త ఆముదాల నిర్మల భూపాల్ రెడ్డి కూతురు రితన్య రెడ్డి రెండవ జన్మదిన వేడుకలు ఆదివారం మండలంలోని ఎస్వి ఫంక్షన్ హాల్లో కుటుంబ సభ్యులు బంధువుల మధ్యన ఘనంగా జరుపుకున్నారు ఈజన్మదిన వేడుకలలో పత్రికా విలేకరులు.తోటి క్లాస్మేట్స్.మాజీ ప్రజా ప్రతినిధులు. బంధుమిత్రులు హాజరై రితన్య రెడ్డిని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## పిడుగుపాటుతో పాడి గేదె మృతి

**కేసముద్రం, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి ):**



మండలంలోని కల్వల గ్రామ శివారు క్యాంపు తండా పరిధిలో ఆదివారం పిడుగుపాటుతో పాడి గేదె మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బాధితుడు ధరంసోత్ రామచంద్రు తెలిపిన ప్రకారం తనకు చెందిన పాడి గేదెను తన వ్యవసాయ క్షేత్రంలో చెట్టుకు కటివేయడం జరిగిందని, మధ్యాహ్న సమయంలో ప్రమాదవశాత్తు పిడుగు పడటంతో గేదె మృతి చెందిందని సుమారు విలువ రూ.70 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

## లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారి దర్శనం



**నెక్కొండ అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి) :**

రాష్ట్రవ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి అమ్మవారిని పసుపు కుంకుమలతో అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు ఏ మండపం చూసిన వివిధ రకాలుగా అమ్మవాలను అలంకరిస్తున్నారు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని గుండ్రపల్లి గ్రామంలో కనపర్తి సతీష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శ్రీ కనకదుర్గ అమ్మవారు నాలుగవ రోజు లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ కార్యక్రమంలో మల్లం మల్లేష్ కందుకూరి వెంకన్న జాటోత్ అనిల్ నాయక్ బ్రహ్మశ్రీ రాము గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**దేవరుప్పుల అక్టోబర్ 6, (ప్రజాజ్యోతి):-**

తొర్రూరులోని ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ప్రమాదవశాత్తు గాయాల పాలైన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిని దేవరుప్పుల మండల మాజీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆదివారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని మళ్లీ ప్రజాసేవలోకి రావాలని కోరారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి మనోధైర్యాన్ని నింపారు. వారి వెంట దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు తదితరులున్నారు.

# పండుగల వేళ జర జాగ్రత్త

### - ప్రజలకు ఇంతజార్ గంజ్ పోలీసుల విజ్ఞప్తి

**వరంగల్ సిటీ, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):**

సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా దొంగతనాలు వంటి నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంతజార్ గంజ్ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ సూచించారు. ఆదివారం ఇంతజార్ గంజ్ స్టేషన్ పరిధిలో పండుగల వేళ ముందు జాగ్రత్తగా ఎలాంటి నేరాలు జరగకుండా అవగాహన కల్పిస్తూ ఆటోకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, మైకు అమర్చి ఆడియో మెసేజ్ తో జన సంచారం గల ప్రాంతాలలో ప్రచారం చేయించారు. పండగ సెలవుల నేపథ్యంలో ఎవరైనా దూరపు ప్రాంతాలకు వెళ్ళినట్లయితే ఇంటిలో విలువైన బంగారు ఆభరణాలు, నగదును ఉంచకూడదని తెలిపారు. షాపింగ్ లకు వెళ్ళినప్పుడు చుట్టుపక్కల జేబు దొంగలు ఉంటారని హ్యాండ్ బ్యాగులు, పర్సులు, సెల్ ఫోన్లు జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే మహిళలు బయట ఒంటరిగా వెళుతున్నప్పుడు చైన్ స్నాచర్లు దొంగతనాలు చేసే అవకాశం ఉంది కాబట్టి మహిళలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆటోలో ప్రచారం నిర్వహించారు.




# అలింపూర్ లో ఘనంగా దుర్గాదేవికి కుంకుమపూజ

### -కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

**బచ్చన్నపేట, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):**

మండలంలోని పలు గ్రామాల్లోని దుర్గామాత మందిరాల వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలింపూర్లో రాకాయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మందిరం వద్ద కుంకుమపూజ నిర్వహించారు. అర్చకుడు సంగమేశ్వర్ ఆధ్వర్యంలో వార్డులోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, హారతికప్పూరం, బియ్యం, తమలపాకులు తెచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా సాల్వాపూర్లో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గూడెపు లతా శ్రీతిరుపతిగౌడ్ కుటుంబం అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. అమ్మవారు ఆదివారం లలితాత్రిపురసుందరీగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో రాక్ యూత్ సభ్యులు గంగరబోయిన నర్సిములు, దినేశ్, రమేశ్, బాలరాజు, పరమేశ్వర్, రాజు, కర్ణాకర్, మురళీ, శేఖర్, సిద్ధులు, స్వామి, గణేశ్, అనిల్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 8న కలెక్టరేట్ లో టిఎన్జీఓస్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు

### - టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలు రాజు మేడి చైతన్య

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):**





ములుగు జిల్లా కలెక్టరేట్ లో ఈనెల 8న టిఎన్జీఓస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సహకారంతో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు,జిల్లా కార్యదర్శి, మహిళా విభాగం అధ్యక్షురాలు మేడి చైతన్య ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ బతుకమ్మ ఉత్సవాలలో జిల్లాలోని మహిళ ఉన్నతాధికారులు, మహిళా అధికారులు, మహిళా ఉద్యోగులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అట్ల బతుకమ్మ సంబరాలు

**డోర్నకల్అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):**

డోర్నకల్ పట్టణంలోని ఎనిమిదో వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఎడమకంటి రవి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా తాళ్లూరు గంగాధర్ పాల్గొన్నారు.ఆదివారం అట్ల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంప్రదాయబద్ధంగా ప్రకృతి సిద్ధమైన పూలతో పండుగ చేసుకొని పూజించే పూల పండుగ బతుకమ్మ. తంగేడు, గునుగు, బంతిపూలను అమ్మవారి స్వరూపంగా అలంకరించి తొమ్మిది రోజులపాటు తెలంగాణ వైభవం ఉట్టిపడేలా చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా మహిళ లోకం నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. నాటి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నేటితరం పిల్లలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నజీర్, వంకాయలపాటిరామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**-మోకుదెబ్బ రమేష్ గౌడ్**

**నర్సంపేట:ప్రజాజ్యోతి :**

ఉద్యోగంలో చేరిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పనిసరిగా ఉంటుందని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ పట్టణం లోని రంగశాయిపేటలో నక్కలపల్లి రోడ్ లోని జీఎం కన్వెన్షన్ హాలులో పోచమ్మ మైదానం లోని విద్యుత్ శాఖ లో హెల్పర్ గా చేరి 35 సంవత్సరాలు పని చేసి ఫోర్మెన్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు. పదవీ విరమణ పొందిన మదూరి సోమయ్య గౌడ్ -సునీత గౌడ్ దంపతులకు ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సోమయ్య గౌడ్ -సునీత గౌడ్ దంపతులను మోకుదెబ్బ, వరంగల్ గోపా ఆధ్వర్యంలో శాలువా, బొకేతా తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ విధినిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించి ఉన్నత అధికారుల సోమయ్య గౌడ్ మన్ననలు పొందడం జరిగిందని ఆయన సేవలను కొనియాడారు. పదవీ విరమణ పొందిన సోమయ్య గౌడ్ ప్రజా క్షేత్రంలో ఉండి సేవా కార్యక్రమంలో ముందుండాలని పేర్కొన్నారు. ప్రజా సేవా నిర్వహించడం కోసం



సోమయ్య గౌడ్ కు ఆయురారోగ్యాలతో ఉండేలా ఆ భగవంతుడు ఆశీస్సులు ప్రసాధించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోపా గౌరవ అధ్యక్షులు పోశాల పద్మ -స్వామి గౌడ్, కన్నా సాంబయ్య గౌడ్, ఉమ్మగాని గణేష్ గౌడ్, జక్కుల మధు గౌడ్, పోశాల సురేష్ గౌడ్, సాక్షి వెంకట్ గౌడ్,కందుకూరి లక్ష్మినారాయణ గౌడ్ ఉట్కూరి అశోక్ గౌడ్,నర్మట వెంకట్ రమణ గౌడ్, నర్మెట రాజయ్య గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులు చిన్న పిల్లలతో సమానం

**- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హన్మకొండ, అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):**

వయోవృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.కాజీపేట రెహ్మత్ నగర్ లోని సీఎస్ఐ చర్చి 77సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వయోవృద్ధుల సన్మాన కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వయోవృద్ధులను శాలువాలతో సత్కరించారు. అనంతరం దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెహ్మత్ నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కన్న తల్లిదండ్రులను, వయో వృద్ధులను చిన్న పిల్లల వలే జగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడే వారిని మరింత శ్రద్ధగా చూసుకోవాల్సిన



అవసరం ఉందని తెలిపారు. ఆ ప్రభువు దీవెనలు ప్రతీ ఒక్కరిపై ఉండాలని సంతోషామైన ఆనందకరమైన జీవితాన్ని ఆస్వదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణి వ్యాఖ్యాతల సంఘం నూతన కమిటీ ఎన్నిక





**హన్మకొండ, అక్టోబర్06(ప్రజా జ్యోతి):**

ఆకాశవాణి వరంగల్ జిల్లా వ్యాఖ్యాతల నూతన సంఘాన్ని ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ లో గల నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా డాక్టర్ పసుల ఎల్లయ్య వ్యవహరించగా నూతన అధ్యక్షుడుగా డాక్టర్ మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా అర్షం సదానందం,కోశాధికారిగా డాక్టర్. పి. శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులుగా గాదె శ్యామ్, బి. చైతన్య, సి.స్వప్న ,సహాయ కార్యదర్శులుగా ఏం.స్రవంతి, కే. రామకృష్ణ చారి,గౌరవ అధ్యక్షులు గా పల్లె నాగేశ్వరరావు,గౌరవ సలహాదారులుగా డాక్టర్ పి.ఎల్లయ్య,డాక్టర్ మగ్దూం, వాణి శ్రీ.కృష్ణ, డాక్టర్ .డి.చంద్రశేఖర్ రావు, ప్రచార కార్యదర్శులుగా సందెల కిషోర్, గడ్డం శోభారాణి, సాంస్కృతిక కార్యదర్శులుగా బి.సుమలత,జె. శ్రీనివాస్, సమన్వయకర్తలుగా కే.భాగ్య, జీ.వాణి,కార్యవర్గ సభ్యులుగా డా.ఎం. శ్యామల,జి.స్వాతి, సంధ్యారాణి,సతీష్ లు ఎన్నికయ్యారు. రెండవసారి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా డాక్టర్ మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం ఎంపికైనందుకు అసోసియేషన్ బాధ్యులు అభినందనలు తెలిపారు.

# తూర్పులో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు

**- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పలువురు**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి) :**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 41వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు యూత్ నాయకులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. తూమురాపెల్లి రమేష్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు మరియు మహిళలు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ పార్టీలో చేరుతున్న వారిని కడుపులో పెట్టుకుని కాపాడుకునే బాధ్యత నాదని, పార్టీలో సముచిత స్థానం ఇచ్చి ప్రతి కార్యకర్తను నా కుటుంబ సభ్యుల లాగా కాపాడుకుంటానని అన్నారు. పార్టీ ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా తోడు ఉంటానని నరేందర్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ లో చేరిన వారిలో ఫకీర్, కాజాపాషా, సల్మాన్, హమీద్, సమీర్, సలీం, అఫ్సార్, అసిఫ్, రమేష్, ప్రవీణ్, శ్రీను, హరి, విగ్నేష్, దేవేందర్, శైలజ, కావేరి, స్వరూప, శ్రావణి, అన్నపూర్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాల్లు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిట్ లో మెగా రక్తదాన శిబిరం..



**హన్మకొండ, అక్టోబర్06(ప్రజా జ్యోతి):**

హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారం తో నిట్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం తలసేమియా బాధితులను కాపాడేందుకు మెగా రక్తదానశిబిరంను నిర్వహించారు. ఈ రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథిగా నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబిధి, హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానమని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించినారు. అనంతరం తలసీమియా బాధితులకు కలెక్టర్ పండ్లు పంపిణీ చేశారు.తలసేమియా పిల్లల కోసం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన నిట్ వరంగల్ ఎన్ఎస్ఎస్, ఎన్సిసి , యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, రక్తదాతలను రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ పక్షమున అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో 300 మంది విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రెడ్ క్రాస్ డాక్టర్ జి.డాక్టర్. జి. కిషన్ రావు, డాక్టర్. టి. మదన్ మోహన్ రావు, డీన్ శ్రీనివాస్ చారి, ఫాకల్టీ అడ్వైసర్ ఉదయభాస్కర్ బాబు, నిట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, స్టూడెంట్స్ కౌన్సిల్ మెంబెర్స్, లయన్స్ క్లబ్ అఫ్ హనుమకొండ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి ఇద్దరు మృతి..

-మరో ఆరుగురికి తీవ్ర గాయాలు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 06, ప్రజా జ్యోతి :

ఐనవోలు మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పత్తి చేనులో పత్తి ఏరుతున్న క్రమంలో వర్షం రావడంతో పక్కనే ఎడ్ల కొట్టం రేకుల షెడ్డు లోకి వర్షానికి తడవకుండా ఉండడం కోసం వెళ్లారు. వర్షంతో ఉరుములతో పక్కనే కొద్ది దూరంలో పిడుగు పడడంతో దౌత్ బాజీ శ్రావణీ యువతి (19), యువ రైతు కూకట్ల రాజు(21) అక్కడికక్కడే మరణించారు. వీరితోపాటు ఇంకో ఆరుగురు తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. గ్రామానికి చెందిన ఇద్దరు పిడుగుపాటుతో మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఉత్తమ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 06, ప్రజా జ్యోతి.

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మరణంతో విషాదంలో ఉన్న వారి కుటుంబాన్ని మహబూబాద్ ఎంపి బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాజేశ్వర్ రావు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పరామర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి చేయాలి

హన్మకొండ, అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):

ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ప్రతి రైతుకు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు మరియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ రైతుల తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ వాన కాలం సీజన్ చివరి దశ చేరిన రైతు భరోసా రాక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. రైతు ప్రభుత్వం రైతు క్షేమం కోరే ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతుంది వెంటనే ప్రభుత్వం స్పందించి రైతుబంధు విడుదల చేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ రుణమాఫీ కాక రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పంటలకు తెగులు సోకి రైతులకు పెట్టుబడి లేక రైతులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పు తీసుకొని ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి 20 లక్షల రైతులకు ఇలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని అన్నారు.

# ప్రవేట్ ఉపాధ్యాయుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి





-టి.ఏ.పి.టి.ఏ ఆధ్వర్యంలో అవార్డ్ ల ప్రదానోత్సవం,బీమా కార్డులు పంపిణీ

హన్మకొండ, అక్టోబర్06(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్నటువంటి ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వమే పరిష్కరించాలని (టిఏపిటిఏ) తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చందూలాల్ నాయక్ చౌహాన్ అన్నారు. అంత: రాష్ట్రీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం హనుమకొండ నాయిమ్ నగర్ లోని వాగ్దేవి కాలేజీలోనే ఆడిటోరియంలో తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధాన ఉత్సవం నిర్వహించారు. ఈ అవార్డు ప్రధానోత్సవంలో దాదాపు 280 మందికి అవార్డులు అందించి మెమొంటోళ్ళు అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చందూలాల్ నాయక్ చౌహాన్ 300 మందికి ప్రమాద బీమా కార్డులో అందించి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలపై హక్కులపై టిఏపిటిఏ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూ వస్తున్నామని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కూడా ప్రైవేటు ఉపాధ్యాయులను గుర్తించడం లేదని అందుకు టిఏపిటిఏ గుర్తించి మూడు సంవత్సరాల నుండి ప్రైవేటు ఉపాధ్యాయులకు రాష్ట్రీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అధిస్తు వస్తున్నామని సూచించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు ఉపాధ్యాయులను గుర్తించి వారి సమస్యలను హక్కులను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా 1935వ సంవత్సరంలో స్థాపించబడిన హిందీ ప్రచార సభ విద్వాన్ సర్టిఫికేట్ ను జారీ చేసిందని, ఇది హెచ్ పిటి రాయడానికి చెల్లుబాటు అయ్యేదని,ఆ హిందీ విద్వాన్ పూర్తి చేసిన వారు హిందీ పండిట్ ట్రైనింగ్ చేశారని తెలిపారు. డిఎస్సి,టిఆర్టీ రాయడానికి అర్హులైన వారు తెలంగాణ ప్రభుత్వం 2014 నుండి డిఎస్సి,టిఆర్టీ రాయడానికి అనుమతించడం లేదన్నారు. ఈ విషయంలో ప్రవేట్ ఉపాధ్యాయులను డిఎస్సి,టిఆర్టీ రాయడానికి వీలైనంత త్వరగా అనుమతి ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భాషా ఉపాధ్యాయుల కోసం పేపర్ 3 తీసుకోవడం టేట్ ను చేర్చాలని, టేట్ లో కట్ ఆఫ్ మార్కులు తగ్గించాలని కోరారు. అంతేకాకుండా ఓసి అభ్యర్థులకు 60 శాతం నుండి 50 శాతం బీసీ అభ్యర్థులకు 50% నుండి 40, ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు 40 నుండి 30 శాతం రాయితీలు కల్పించి, ప్రైవేట్ పాఠశాలల 4.జివో ఏంఎస్ నంబర్ 1,1994 తప్పనిసరి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ టీచర్ వృత్తిని ప్రభుత్వం గుర్తించి, హెల్త్ కార్డులు, 5 లక్షలు ప్రమాద భీమా అందించాలని, బ్యాంకు ద్వారా కనీస వేతనం పూర్తి 12 నెలల జీతం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి ప్రత్యేక ప్రభుత్వం జివో జారీ చేయాలని, ప్రైవేట్ టీచర్లకు ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించి, ప్రైవేట్ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలని, 59 సంవత్సరాల నిండిన ప్రతి ప్రైవేట్ ఉపాధ్యాయునికి నెలకు 5000 రూపాయల పెన్షన్ అందించి వారికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, ప్రతి ప్రైవేట్ పాఠశాల సర్వీస్ రికార్డ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ పాఠశాలలోనైనా ప్రైవేట్ ఉపాధ్యాయుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని, ప్రతి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తమ ఉద్యోగులకు ప్రభుత్వ సెలవులను అమలు చేయాలని కోరడం జరిగింది. విద్యా శాఖలో సమయాలను ప్రైవేట్ మేనేజ్మెంట్ అనుసరించాలని, మహిళా ఉపాధ్యాయులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేసి వారికి డబుల్ బెడ్రూమ్, ప్రత్యేక కేటగిరీ కింద ప్రైవేట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని, అదేవిధంగా తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ కి ప్రభుత్వం భవనాన్ని కేటాయించాలని తెలిపారు.కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునాహరి శేషు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థల్లో కాలేజీలో పని చేసే ఉపాధ్యాయులు లెక్చరర్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు, ప్రమాదం బీమా లాంటి అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎం వరంగల్ హెచ్ఐవి యాక్టివిటీ డాక్టర్ కీర్తి సతీష్ కుమార్, సామాజికవేత్త మొహమ్మద్ జాఫ్రా, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు రాపర్తి సుజాత, మహిళా ఉపాధ్యక్షురాలు అస్మా బేగం, ఉపాధ్యక్షులు వల్లాల ముకుంద, మేడి ప్రభాకర్, జనగాం ప్రవీణ్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతితో మమేకం అయ్యే పండుగ బతుకమ్మ..

– మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ, అక్టోబర్06(ప్రజా జ్యోతి):



తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టె పండుగ బతుకమ్మ పండుగ అని మాజీ చీఫ్ విప్, బి అర్ ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.బతుకమ్మ సంబరాలను ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఎంతో ఉత్తహంగా అడి పాడారు.అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన బతుకు చిత్రాన్ని ఆవిష్కరిస్తుందని అన్నారు. ప్రకృతిని ఆరాధించే అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు.మహిళలు యువతులు తీరొక్క పూల తో పేర్చిన బతుకమ్మలతో వచ్చి ఆనందంగా బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి రేవతి, మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్, పులి రజినికాంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు డప్పులు అందజేత..

హన్మకొండ, అక్టోబర్06(ప్రజా జ్యోతి):

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామం దళిత కళాకారులకు అమరుడు కామ్రేడ్ భాష బోయిన వీరప్ప మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు భాష బోయిన అశోక్ ఆధ్వర్యంలో సూరారం గ్రామం ఎస్సీ కాలనీ కొత్తవాడలో చర్చి వద్ద దళిత కళాకారులకు డప్పులను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషా బోయిన సంతోష్ హాజరై వృత్తి కళాకారులకు డప్పులను అందించారు. ఈ సందర్భంగా భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ సమాజంలో కళాకారుల పాత్ర మరువలేనిదని తెలంగాణ ఉద్యమాన్ని సైతం ఉవ్వెత్తున పైకి లేపింది డప్పు, గానం మాత్రమేనని అట్లాంటి కళాకారులకు ప్రభుత్వం చేయూతను అందించి ప్రోత్సహించాలని అన్నారు. అమరుడు కామ్రేడ్ వీరప్ప బ్రతికున్నప్పుడు సమ సమాజ స్థాపన, కులరహిత సమాజం కోసం కలలు కన్నారని పేద బడుగు, బలహీన, వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసి గ్రామంలోని రోడ్ల విస్తరణ , గ్రామ అభివృద్ధి, సమాజ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు..ఈ కార్యక్రమంలో కుక్కల కుమార్, సల్పాల కిరణ్, లెంకలపల్లి సురేష్, భాషబోయిన తిరుపతి, భాష బోయిన శ్రీనివాస్, లతోపాటు కళాకారులు మలుగురి జేమ్స్, మారుపాక సంపత్, ఇసం పెల్లి సందీప్ , మొలుగూరి రమేష్, మొలుగూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.